తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 05 ఏప్రిల్ 2026 | పేజీలు : 8


### జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని

# కచ్చితత్వంతో పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో జరుగు తున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్లు రాజయ్య, బషిరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా రంగంపల్లి రోడ్డు , మార్కెట్ యార్డ్, కునారం రోడ్డు, సుల్తానాబాద్ లోని వివిధ ప్రాంతాల వద్ద మీడియన్ ఓపెనింగ్ లను 10 రోజుల పాటు క్లోజ్ చేసి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాంగ్ రూట్ ప్రయాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున, వీటి నివారణకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకోవాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనదారులకు భారీ జరిమానాలు విధించాలని అన్నారు. రహదారి పక్కన ఇట్టుక బట్టీల వద్ద వేగం నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాఘవపూర్, సబ్బితం గ్రామాల వద్ద మెయిన్ రోడ్డుకు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఫ్లైఓవర్ వద్ద అవసరమైన చోట కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ట్రాఫిక్ సిఐ రమేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు

## ఆకస్మిక వాహన తనిఖీలు




**రామగిరి జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని కల్వచర్ల లో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహిం చారు. వాహనాలకు సంబంధిం చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ను అభినంధించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఎలిగేడు,ఏప్రిల్ 04 (జనంసాక్షి) :** మండలం లోని,సుల్తానపూర్ గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్--1లో ఫైనల్లో మిక్స్డ్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా శనివారం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి చికిత ను అభినంధించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

## ఐదు మొక్కలు స్వాధీనం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులో గల సాయిరాం బ్రిక్స్ నందు ఒక వ్యక్తి గంజాయి మొక్కలు పెంచుతున్నాడన్న సమాచారం మేరకు శనివారం, సాయంత్రం,ఎస్ఐ సుల్తానాబాద్ తన సిబ్బంది అదేవిధంగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పైడితల్లితో యుక్తంగా సాయిరాం బ్రిక్స్ నందు తనిఖీ చేయగా, అక్కడ గంజాయి మొక్కలు పెంచుతున్నటువంటి ఒక వ్యక్తిని ఒక అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుకల్వరబోయి అనే వ్యక్తి గత ఐదు నెలల క్రితం సాయిరాం బ్రిక్స్ నందు పనిచేయడానికి వచ్చి తన గంజాయి తాగే అలవాటు ఉండటంతో తన వెంట తెచ్చుకున్న గంజాయి గింజలను నాటి మొక్కలను పెంచడం జరిగింది. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఐదు మొక్కలను స్వాధీనం చేసుకోనీ కేసు నమోదు చేయడం జరిగింది. ఐదు మొక్కల విలువ అందాద 50వేల రూపాయల వరకు ఉంటుంది.

# నేత్ర పర్వంగా రథోత్సవం

- రథోత్సవం పై కొలువుదీరినసీతారాముడు
- భక్తులతో నిండిపోయిన గంభీరావుపేట..
- స్వామి వారిని దర్శించుకున్న పలువురు సర్పంచులు..
- రాజకీయ నాయకులు..



**గంభీరావుపేట ఏప్రిల్ 04 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతు న్నాయి. శనివారం రోజు స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి రథోత్సవం కన్నుల పండగ సితార బజార్ వీధుల గుండా నిర్వహించారు. భాజా భజంత్రీ లు మంగళ వాయిద్యాలు భక్తుల, రామనామ స్మరణతతో స్వామి వారిని ఊరేగింపులు జరుగుతున్నాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలువురు సర్పంచులతో పాటు, తెలంగాణ జాగృతి నాయకుడు కూర సురేష్, తోపాటు రాధాకృష్ణ శర్మ,తో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు, ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంనికి చుట్టుపక్కల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి హాజరయ్యే భక్తజనానికి అన్ని విధాల ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అంతేకాకుండా రథోత్సవానికి మజ్జిక అందజేసిన, దేవదాస్ గౌడ్, త్రాగునీరు, పులిహోర దాతలుగా నిలిచిన, యువసేన యూత్, వారందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు, ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ, ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు, ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రతి భక్తులకు ఉంటాయని తెలిపారు.

## ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోండి వైద్యాధికారిని డా. వాహిని



**మల్లాపూర్, ఏప్రిల్ 04(జనంసాక్షి)** మల్లాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ పంపిణీ ని వైద్యాధికారిని డా. వాహిని, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ , ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాహిని మాట్లాడుతూవ్యాక్సిన్ ఆడవారిలో భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు.14 సంవత్సరాలు నిండి 15 స వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వ్యాక్సినేషన్ పూర్తిగా ఆన్లైన్ లో నమోదు అయి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ వ్యాక్సినేషన్ ద్వారా ఎలాంటి దుష్పరిణామాలు ఉండవన్నారు.7 గురు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ చేశామని తెలిపారు. గ్రామాలలో అపోహలకు తావివ్వకుండా అర్హులైన పిల్లలందరూ వ్యాక్సినేషన్ తీసుకోవాల్సిందిగా సూచించారు .కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ఉమాదేవి,మహేశ్వరి, శ్రీనివాస్, శకుంతల, ఆశా కార్యకర్తలు లీలారాణి శిరీష, ప్రేమలత నాయకులు మోరపు గంగారాజాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ట్యాంక్ ప్రారంభించిన ఏజెంట్ రమేష్



**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి ఆర్ జీ.1 ఏరియా జిడికె సి.యస్.పి నుండి ఓసి.5 బొగ్గు రవాణాకు సంబంధించిన రహదారిలో, సి.యస్.పి దుమ్మును ధూళిని అరికట్టేందుకు శనివారం నూతనంగా కొనుగోలు చేసిన 12 కే ఎల్ డి కెపాసిటీ వాటర్ ట్యాంకర్ ను జిడికె సి.యస్.పి జిడీకే 1 గ్రుఫ్ ఏజంట్ యల్ రమేష్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజంట్ మాట్లాడుతూ నిత్యం వాహనాలతో రద్దీగా ఉండు ఈ ప్రదేశం ఈ వాటర్ ట్యాంక్ వలన ప్రతి రోజు 3 షిఫ్ట్ లలో వాటర్ స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని (సి ఎస్ పి) పరిసరాల్లో దుమ్ము, ధూళి సమస్యను అరికట్టడానికి నిత్యం వాటర్ ట్యాంకర్తో నీటిని చల్లడం. దీనివల్ల అటు కార్మికులకు, ఇటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. నిత్యం ఇలా చేయడం వల్ల పని ప్రదేశం శుభ్రంగా ఉండటమే కాకుండా, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను కూడా పాటించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, జిడీకే 1అండ్ 3 గని మేనేజర్ జక్కుల్ వార్ సుదీర్, పర్యావరణ అధికారి వేణు, సి.యస్.పి ఇంజనీర్ శ్రీనివాస్, సి.యస్.పి ఫిట్ సెక్రటరి బండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించే పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 04:(జనం సాక్షి )**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి, ఏప్రిల్/మే 2026లో జరుగబోయే ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి డి ఆర్ డి ఏ సాయ గౌడ్ డీఈఓ.పి.అశోక్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది, డిఈఓ మాట్లాడుతూ ఏప్రిల్ 20వ తారీకు నుంచి నిర్వహించబడు ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా చూడాలని ఆదేశించడమైనది, వాటికి అనుగుణంగా తగు ఏర్పాటు చేయవలసిందిగా అందరి అధికారులకు సూచించడమైనది, ఈ కార్యక్రమంలో పిడి డి ఆర్ డి ఏ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబడే ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అన్ని డిపార్ట్మెంట్లు అవసరమైన మేరకు కోఆర్డినేషన్ అందించి పరీక్షలను సజావుగా జరిగేలా సహకరించాలని ఆదేశించడమైనది. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ , డీఐ ఈఓ ,ఆర్ ఎం అర్ టి సి , సూపరింటెండెంట్ ఎన్ పీడీసీఎల్ , డీఎస్పీ , డీపీఆర్ ఓ జిల్లా ఓపెన్ స్కూల్ కోర్డినేటర్ లు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలి

### బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్



**గోదావరిఖని, జనంసాక్షి :**రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.

శనివారం ఉదయం 7గంటలకు జి.డి.కే.నెం. 2ఏ గనిపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వారా సమావేశం ముఖ్య అతిథిగా లియాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతులి సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో నిర్వహించిన మాదిరిగా నెలకు రెండు సార్లు నిర్వహించాలని డిమాండ్ చేసినారు, కార్మికులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న మెడికల్ బోర్డు నిర్వహణపై కార్మికులలో అశాంతి నిరాశ నిస్పృహలతో ఉన్నారని గతంలో నిర్వహించిన మాదిరిగా నిర్వహించి మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయిన కార్మికుల వారసులకు పరిశ్రమ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి వెంటనే ఉద్యోగ నియమాక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. సంవత్సర కాలముగా మెడికల్ బోర్డు కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న కార్మికులందరికీ వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేసినారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.51,149 వేల కోట్లు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలితెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రి బ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, టీఎస్పీసీసీ తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ. 51,149వేల కోట్ల చెల్లించుటకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం తాట్ల లక్ష్మయ్య పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో లికర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలోలి పాల్గొన్న మాదాసు రవీందర్ కేంద్ర కార్యదర్శి,సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ, ఎల్లావుల కోటయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, బోడకుంట రాజేశం జాయింట్ సెక్రెటరీ, ఆరెల్లి శ్రీకాంత్, పుప్పాల నాగేంద్రప్రసాద్, పల్లె రవీందర్, కుమ్మరి నాగేష్, చీకట్ల మల్లేశం, మేడ అజయ్ కుమార్, వేముల శ్రీనివాస్,పింగిలి అజయ్ కుమార్, చిగురు లక్ష్మణ్,గొడుగు సమ్మయ్య, దేవునూరి గట్టయ్య,పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికే ప్రభుత్వ జోడు పదవులు ఉండటం సమంజసమేనా

### గ్రామ సభలో అధికారుల సమక్షంలోనే దుర్భషలాడిన సర్పంచ్ భర్త



**చిగురుమామిడి ఏప్రిల్04 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూరుగ్రామ సభలో అధికారుల సమక్షంలో సర్పంచ్ భర్త ఏ అధికారంతో ప్రశ్నించే వారిని దుర్భాషలాడడం ఇంతవరకు సమంజసం... అని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. చోద్యం చూస్తూ కూర్చున్నా గ్రామ సభకు వచ్చిన అధికారులు ప్రజా పాలన– ప్రగతి నివేదిక లో భాగంగా ములకనూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.పెద్ద ఎత్తున గ్రామ మహిళలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ గారు ఉప సర్పంచ్ పాలకవర్గం,మండల అధికారుల సమక్షంలో గ్రామసభ జరుగుతున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒక ప్రశ్న లేవనెత్తిన ప్పుడు దానికి సర్పంచ్ సమాధానం ఇవ్వకుండా అధికారులు సమాధానం ఇవ్వకుండా సర్పంచ్ భర్త గారు సదరు కాంగ్రెస్ నాయకుడిని నువ్వేరా అంటూ నానా బూతులతో దుర్భాషలాడాడు.ఇది ఎంతవరకు సమంజసం అని. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సర్పంచ్ గారిని అడిగితే.దానికి కూడా సర్పంచ్ భర్త గారు సదరు గ్రామ శాఖ అధ్యక్షుని కూడా అరేయ్ నువ్వు కూడా నన్ను ప్రశ్నిస్తావని అని,నిన్ను చెప్పుతో కొట్టిస్తార.అని.. సదరు వార్డు మెంబర్ల ముందు అక్కడ ఉన్న అధికారుల ముందు,మహిళా సంఘాల ముందు ఇష్టా రీతిలో దుర్భాసలాడం ఎంతవరకు సమంజసం..? అధికారులు ఏం చేస్తున్నారు.ఇదేనా గ్రామసభ నిర్వహించిన తీరు.గతంలో ఎప్పుడైనా ఇలాంటి వారిని చూసామ.గ్రామ సభలో ప్రజలు వారి సమస్యలు చెప్పుకుంటారు.ప్రశ్నిస్తారు. ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురిచేసడం ఎంతవరకు సమంజసం,ఏ అధికారంతో నిండు గ్రామ సభలో విచక్షణ కోల్పోయి ఇష్ట రీతిలో తిట్టడం మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్...? ఏదైనా సమస్య ఉంటే మా తరపునమేము జవాబు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఆరోజు గ్రామ సభలో. మమ్మల్ని మాట్లాడనివ్వకుండా.మా మీదికి ఎదురుదాడి తిరగడం. ప్రజల ముందు ఎంతవరకు సమంజసం.అక్కడికి వచ్చిన అధికారులు సమాధానం చెప్పాలి.అలాగే ఒక వ్యక్తికి సర్పంచ్ కి జోడు పదవులు ఉండడం ఎంతవరకు సమంజసం.దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం నుంచి వచ్చే,రెండు జీతాలు.ఒకే వ్యక్తి తీసుకోవచ్చా అధికారులు చర్యలు తీసుకోవాలి.అదే సామాజిక వర్గంలో ఉన్న,నిరుద్యోగ యువతీ యువకులకు ఆ డీలర్ షిప్ ఇచ్చే విధంగా చూడాలని అధికారులకు ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ సోంబరి బాబు, గజ్జల రాములు సతీష్.గ్రామ శాఖ అధ్యక్షులు పూదర వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యూత్ ఫెస్ట్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (జనం సాక్షి)**ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజీలో ఆర్కే, ఎస్ ఆర్ కె, వి ఆర్ కె ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎన్ జైపాల్ రెడ్డి అధ్యక్షతన యూత్ ఫెస్ట్ ను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ గోదావరి స్వామి, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి , నోడల్ ఆఫీసర్ సలాం, డా. లలిత మేడం, ఆర్కే చైర్మన్ భాస్కర్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆర్కే కళాశాల ఆధ్వర్యంలో ఆర్కే, ఎస్ ఆర్ కె, వి ఆర్ కె కళాశాలల యూత్ ఫెస్ట్ –2026 నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు ఎల్లప్పుడూ అన్ని రంగాలలో ముందు ఉండాలని చదువుతోపాటు సంస్కృత రంగాలలో కూడా ముందుండి భవిష్యత్తును ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుకోవాలని తెలిపారు తదనంతరం యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు మరియు ఆటలు ,సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేమంటోస్, మెడల్స్ మరియు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ గోదావరి స్వామి, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి,నోడల్ ఆఫీసర్ సలాం ,ప్రొఫెసర్ లలిత, ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎన్ జైపాల్ రెడ్డి, చైర్మన్ భాస్కర్ రావు, మరియు అధ్యాపక బృందం ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయం సుల్తానాబాద్ నకు లా సెట్ గా కొత్త గుర్తింపు

## పోటీ పరీక్షలకొరకు సిఇసి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ల స్వీకరణ

**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కస్తూర్బా బాలికల విద్యాలయాలకు మరొక కీలక గుర్తింపు లభించిందని స్పెషల్ ఆఫీసర్,స్వప్న తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 495 కస్తూర్బా పాఠశాలలలో 93 పాఠశాలలను "యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ కేంద్రాలుగా ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈ జాబితాలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయ ఎక్సెన్సా చోటు దక్కించుకోవడం గర్వకారణం అన్నారు. ఈ ఎంపిక సిఇసి మొదటి సంవత్సరం కొరకు ఎస్ఎస్సిపరీక్ష రాసిన విద్యార్థినిలు ఈనెల 14-నుండి 15- వరకు ఆన్లైన్లో ట్రీజూం:7/స్త్రతీయిఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఐఅ నందు అప్లై చేసుకుని 2-5-2026 తేదీ న జరిగే ఆన్లైన్ పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఇలా ఎంపికైన విద్యార్థినులకు పోటీ పరీక్షల దిశగా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా క్లా ట్ తోపాటు యూపీఎస్సీ గ్రూప్స్, బ్యాంకింగ్, సి ఎ,పోలీస్ విభాగాల వంటి పరీక్షలకు అవసరమైన మార్గదర్శనం, మాక్ టెస్టులు, ఆధునిక డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన ఈ అవకాశాలు గ్రామీణ బాలికలకు చేరుకోవడం విద్యా రంగంలో ఒక పెద్ద ముందడుగుగా భావిస్తున్నామన్నారు. ఇదే కాకుండా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నిపుణుల ఉపన్యాసాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, వర్క్షాప్ల ద్వారా వారు తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకునేలా ప్రోత్సహించ బడతారన్నారు. భూపతిపూర్ కస్తూర్బా విద్యాలయం ఎక్స్ లెన్స్ గాఎంపిక కావడం గర్వకారణమా స్పెషల్ ఆఫీసర్ మోతేస్వప్న భూపతిపూర్ కస్తూర్బా విద్యాలయం గా



గుర్తింపు రావడం వల్ల కేజీబీవీల నుండి చాలామంది విద్యార్థులు లాయర్లుగా స్థిరపడే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ బాలికలకు ఇలాంటి అవకాశాలు రావడం వారి భవిష్యత్తును మార్చే నిర్ణయంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం గ్రామీణ బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ ప్రపంచంలో నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఒక కీలక అడుగుగ నిలుస్తున్నామన్నారు.

# ఓసిపి-3 ఆపరేషన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 04 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులోని ఆపరేషన్ సెక్షన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అయిలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. శనివారం ఆపరేషన్ సెక్షన్, కృషి భవన్‌లో, క్వారీలో దుమ్ముతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే దుమ్మును అరికట్టే చర్యలు చేపట్టాలని సరిపడే స్థాయిలో వాటర్ ట్యాంకర్లను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు నిర్వహించి సన్నద్ధతలో ఉన్న ట్యాంకర్లను మాత్రమే ఏర్పాటు చేసి దుమ్మును నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల కలుసుకుని ప్రాజెక్టులో ఎలాంటి సమస్యలున్నవో అడిగి తెలుసుకున్నారు. కార్మికుల తెలిపిన సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. వెంటనే పూర్తిస్థాయి మరమ్మత్తులు నిర్వహించకుండానే ట్యాంకర్లు గ్రేడర్లు వారికి పంపించడం వల్ల వెంటనే తిరిగి రావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. దీనివల్ల యంత్రాలను నిర్వహించవలసిన



పనులను నిర్వహించలేకుండానే తిరిగి మరమ్మత్తుల కొరకై షెడ్లకు వచ్చే పరిస్థితుల వల్ల సేఫ్టీ సంబంధిత పనులు నిర్లక్ష్యం జరుగుతున్నాయని సేఫ్టీకి సంబంధించిన బూట్లు, మాస్కులు రేడియం జాకెట్లు కూడా అందుబాటులో లేవని వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని, టైర్లు లేక 15కు పైగా డంపర్లు పనిచేయలేని పరిస్థితుల్లో ఉన్నాయని దీనివల్ల ఉత్పత్తికి విఘాతం కలుగుతుందన్నారు. అదే కార్మికుల చిన్న తప్పు చేస్తేనే లెటర్లు ఇచ్చే యాజమాన్యం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి వినియోగించాల్సిన పెద్ద యంత్రాలు ఈ రకంగా రోజుల తరబడి టైర్లు లేకుండా పనిలో నియమించలేకపోవడం శోచనీయమన్నారు. వెంటనే టైర్లు బిగించి ఉత్పత్తిలో వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాసరెడ్డి, ముస్కులఅనిల్ రెడ్డి, బొడ్డు రమేష్, కూర తిరుపతి, బండ కుమార్, బోండ్ల రామచందర్, దబ్బెట శ్రీనివాస్చ వంశీనాథ్, శ్రీనివాస్, బండ కుమార్, నర్సింహులు, సతీష్, తిరుపతి, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు నష్టం కలిగించే ప్రభుత్వ నిర్ణయం సరికాదు

**○ అభివృద్ధి పేరిట ప్రజారోగ్యాన్ని దెబ్బతీయడం సరిక ○ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జర్నలిస్టుల నిరసన**

**హుజూరాబాద్, ఏప్రిల్ 4 ( జనంసాక్షి) :** ప్రజలకు నష్టం కలిగించే పనులను ప్రభుత్వం మానుకోవాలని, అభివృద్ధి పేరిట ప్రజారోగ్యాన్ని దెబ్బతీయడం సరికాదని హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిర్సపల్లిలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్షకు ప్రెస్ క్లబ్ పక్షాన జర్నలిస్టులు మద్దతు తెలిపారు. జర్నలిస్టులు దీక్షలో కూర్చొని డంపింగ్ యార్డు ఏర్పాటు విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.... అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం అయినా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి తప్ప అభివృద్ధి పేరిట ప్రజలకు నష్టం కలిగించే పనులకు పూనుకోవడం మంచిది కాదన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ వల్ల జల వాయు, నీటి కాలుష్యం జరిగి ప్రజలకు తీవ్ర నష్టాలు వాటిల్లే ప్రమాదముందన్నారు. కాలుష్యం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడతారని, సీడ్ బౌల్ గా పేరుందిన హుజురాబాద్ ప్రాంతం కాలుష్యం వల్ల పూర్తిగా నష్టపోతుందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బాధితులు, రైతులు,



యువత పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ పాత్రికేయులు కోరం సుధాకర్ రెడ్డి, కేసిరెడ్డి నర్సింహారెడ్డి, నంభి భరణి కుమార్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం ధర్మారెడ్డి, మక్సుద్, బండి సాయికృష్ణ, కేదాసి శ్రీధర్, చిలకమారి సత్యరాజ్, పబ్బ తిరుపతి, యాదగిరి, రవీందర్ రెడ్డి, ముష్క శ్రీనివాస్, ఫహీం, ఎడ్ల కుమార్, కేశబోయిన స్వామి, టేకుల సాగర్, పడాల రమేష్, మచ్చిక చందు, తాటిపాముల దేవేందర్, రాజు, బాబు, శ్రీనివాస్, ఇమ్రాన్, జేఏసీ నాయకులు ఈశ్వర్రెడ్డి, గుడిపాటి జైపాల్ రెడ్డి, వేల్పుల రత్నం, ఎడవెల్లి కొ కండల్ రెడ్డి పోలాడి రామారావు, జనార్ధన్, నాగుల సత్యం గౌడ్, సమ్మయ్య లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో పూర్తి చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**○ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు ఫిజికల్ వెరిఫికేషన్ తప్పనిసరి**
**○ గ్రామ స్థాయిలో ల్యాండ్ మార్క్‌లను స్పష్టంగా నమోదు చేయాలి**
**○ కొత్తపల్లి, దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు





తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్లు రాజయ్య, బషిరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను మోసం చేస్తున్న జిల్లా మంత్రి శ్రీధర్ బాబు

## ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఆటో డ్రైవర్ల సమీక్ష సమావేశం సుల్తానాబాద్ పెరిగిద్ద హనుమాన్ టెంపుల్ లో శనివారం జిల్లా అధ్యక్షులు రేణిగుంట్ల సురేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ హాజరై మాట్లాడుతూ, 2023 ఎన్నికల్లో ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డు, 12 వేల



రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చైర్మన్గా ఉండి పొందుపరిచిన శ్రీధర్ బాబు ఆటో డ్రైవర్లను మోసం చేశారని, తద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో 100కు పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని దానికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, హెచ్చరించారు. మొన్నటికి మొన్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్లకు ఒక ప్రత్యేకమైన పథకాన్ని ప్రవేశపెడతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాటిచ్చి మోసం చేశారని రాష్ట్ర అధ్యక్షులు మండిపడ్డారు. భవిష్యత్తు పోరాటాలకు ఆటో డ్రైవర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,ఏ నగందుల నాంపల్లి,ఆనంద్, శ్రీనివాస్,స్వామి, వరుణ్, రమేష్, తిరుపతి,రాజు,సది,సురేష్, సధాకర్, రాజు,రమేష్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత స్మృతులను నె మరు వేసుకున్నఉప్పు తిరుపతి

**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రిటైర్డ్ ఐపీఎస్అధికారి ఉప్పు తిరుపతిఎమ్మెల్యే ని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురు-శిష్యులుగా వరంగల్ జిల్లా పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో కలిసి పనిచేసిన రోజుల్ని నెమరు వేసుకుంటూ, అప్పటి కష్టసుఖాలను పంచుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈరోజు ఒకరు



వర్ధన్నపేట ఎమ్మెల్యేగా,మరోకరు మంచిరామి గ్రామంలో తమ భార్యను సర్పంచ్‌గా గెలిపించి ప్రజాసేవలో ముందుండగా, పోలీస్ శాఖలో కలిసి సేవలందించిన ఆ అనుబంధం మరోసారి గుర్తు చేసుకున్నారు. డిపార్ట్‌మెంట్‌లో అన్యోన్యంగా పనిచేసిన వీరు,చావు అంచులను తాకిన ఎన్నో కఠిన పరిస్థితులను ఎదుర్కొని,ఈరోజు తమ మలి జీవితాన్ని ప్రజలకు అంకితం చేయడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. వారి సేవా భావాన్ని చూసి అక్కడున్న వారు అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులైన విద్యార్థులకు సహకారం అందించాలి

## ○అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ○ ఘనంగా దివ్యాంగుల పాఠశాల వార్షికోత్సవం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** మానవ సేవే మాధవసేవ అని కానీ మానసికంగా, శారీరకంగా వైకల్యం కలిగిన విద్యార్థులకు సేవ చేస్తే మనిషికి గొప్ప ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మా నగర్ లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, ట్రస్టు సభ్యులతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... జన్యు లోపాలతో మేధోపరమైన వెనుకబాటుతనం కలిగిన బాల బాలికల కోసం స్వాతంత్ర్య సమరయోధులు ముందు చూపుతో పాఠశాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కెవి నర్సింగరావు ఆధ్వర్యంలో ఈ పాఠశాల ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు కృతజ్ఞతలు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలకు ఈ పాఠశాల దేవాలయంగా వెలసిల్లుతుందన్నారు. అంగ వైకల్యం ఒక ఎత్తు, మానసిక వైకల్యం ఒక ఎత్తని,ఈ పాఠశాలలో పిల్లల బాగోగులు, సంరక్షణ బాధ్యతలు చూస్తున్న టీచర్లు, ఆయాలు, సిబ్బందిని దేవుళ్ళుగా అభివర్ణించారు. చాడ వెంకటరెడ్డి తో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందని ఈ పాఠశాలను తనకున్న పరిచయాలతో మరింత అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల కేటాయించిందని, తనవంతుగా పాఠశాలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ పాఠశాలను తీసుకెళ్లి, వారు సందర్శించేలా కృషి చేస్తానని వివరించారు. అక్కడి పాఠశాల విద్యార్థి విస్తరాకుల తయారీతో రోజుకు 500 సంపాదిస్తూ.. మూడు లక్షలు తన బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవడం అభినందనీయం అన్నారు.మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... 1990లో ఈ పాఠశాల ప్రారంభమైతే తాను 1996లో ట్రస్ట్ సభ్యుడిగా జాయిన్ అయినట్లు వివరించారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి రెండు ఎకరాల భూమి కేటాయించినట్లు గుర్తు చేశారు. దాతలు, సహకారంతో పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. 2004లో నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 25 లక్షలతో పాఠశాల భవనాలను నిర్మించినట్లు వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఐఏఎస్ చొరవ శ్రీనిధి సహకారంతో రూ. 26 లక్షల బస్సును కేటాయించినట్లు వివరించారు. మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ , దాతలు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ పాఠశాల అభివృద్ధి వెనుక అనేకమంది పాత్ర సహకారం ఉందన్నారు. నాప్కో సీఈఓ రాజు పాఠశాల అభివృద్ధికి ఏటా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అవసరమైన వారికి పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు.

**స్వయం ఉపాధికి చర్యలు**

ఇక్కడి పాఠశాలలో 18 ఏళ్లు దాటిన విద్యార్థుల నైపుణ్యాలు వెలికి తీసేందుకు కొవ్వొత్తులు, వి స్తరాకులు, సరుపు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడి విద్యార్థుల స్థితిని బట్టి స్పీచ్ తెరపి ఫిజియోథెరపీ, పర్సనల్ స్కిల్స్, అకాడమిక్ స్కిల్స్, యోగ నేర్పిస్తున్నట్లు వివరించారు. 20 మందితో ప్రారంభమైన ఈ పాఠశాల లో ప్రస్తుతం 127 మంది ఉన్నారని తెలిపారు. 77 మంది వసతిగృహంలో ఉండగా 50 మంది డేస్కాలర్ విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. విద్యార్థులు మానసికంగా అభివృద్ధి చెందేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి రాలేకపోయినా తెలంగాణ పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి పంపిన సందేశాన్ని కరీంనగర్ పరిశ్రమల జిఎం సాల్మన్ రాజ్ చదివి వినిపించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పాఠశాలల ను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ... ఇక్కడి పాఠశాలలోని విద్యార్థులను తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతున్నందుకు సిబ్బందిని అభినందించారు. సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ట్రస్టీ బి. వెంకటయ్య మాట్లాడుతూ... ఈ పాఠశాలను 15 మంది విద్యార్థులతో కిరాయి ఇంట్లో ప్రారంభించినట్లు వివరించారు. ఈ పాఠశాలకు ప్రతి సంవత్సరం తనవంతుగా 20,000 అందిస్తానని చీఫ్ ఇంజనీర్ సుమతి దేవి ప్రకటించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను నిర్వాహకులు సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్, ఐజేయు సెంట్రల్ ఈసీ మెంబర్ శేఖర్, ట్రస్టు సభ్యులు సత్యనారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**- జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించ నున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 5న ఉదయం 10.00 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### మ్యాన్‌వేను తరలించొద్దని కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 04 (జనంసాక్షి):** సింగరేణి ఓసీపీ-3 ఎస్అండ్‌డీ సెక్షన్‌లో వున్నటువంటి మ్యాన్ వేను కృషి భవన్‌లో విలీనం చేసేందుకు యాజమాన్యం కుట్రలు పన్నుతుందన్నారు. శనివారం ఎస్అండ్‌డీ సెక్షన్‌లో హెచ్ఎంఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితిలో మ్యానేను కృషిభవన్‌కు తరలించకూడదని కార్మికులందరూ, అన్ని సంఘాలు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఆదివాసి ఎరుకల సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఉండాటి రమేష్ ఎన్నిక ప్రకటించిన జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఉండాటి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ ప్రకటించారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ ఆదివాసి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పూర్తిస్థాయి కమిటీని తర్వాత సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన తెలంగాణ ఆదివాసి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఉండాటి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘాన్ని సుల్తానాబాద్ మండలంలో బలోపేతం చేస్తానన్నారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేసి, కమిటీలను ఎన్నిక చేస్తానన్నారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేస్తామన్నారు.ఆదివాసి ఎరుకల కులం,అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి విద్య రాజకీయ రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఉండాటి రమేష్ ను జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ రేవెల్లి ఎల్లయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం సీనియర్ నాయకులు రేవెల్లి ఎల్లయ్య,ఉండాడి నరేష్,ఉండాడి నవీన్,రేవెల్లి అంజి,గణేష్, లచ్చయ్య,సాయి కనకమ్మ తో పాటు ఎరుకల సంఘం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్వారీలలో అక్రమాలపై విచారణ జరిపించాలి

**పెద్దపల్లి,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం బొంపెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బండ క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి సునీల్ గౌడ్ అధికారులను కోరారు. శనివారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడం వల్ల చుట్టు పక్కల వారు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సునీల్ వాపోయారు. నిబంధనల ప్రకారం రాయల్టీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, విచారణ జరిపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

### వడదెబ్బతో మేస్త్రి మృతి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** మండలంలోని ఐత్ రాజు పల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి, చెందిన మేస్త్రి చీకట్ల రత్నాకర్ వడదెబ్బతో,మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ తెలిపారు.చీకట్ల రత్నాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ దీకొండ భూమేష్ అధికారులను కోరారు.

### నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు

**ఆకస్మిక వాహన తనిఖీలు**



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జి ఎం ఆఫీస్ వద్ద, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి, పలు ప్రాంతాలలో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు,అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి నాకాబంధి కార్యక్రమం నిర్వహించారు.

# దేశభక్తిని చాటిచెప్పిన ముల్కనూర్ విద్యార్థులు - ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'ను ఘనంగా నిర్వహించిన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు



**చిగురుమామిడి ఏప్రిల్ 4 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో శనివారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య జాతీయ సమైక్యతను, రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ – హర్యానా సంస్కృతుల కలయికతో సందర్భంగా విద్యార్థులు తెలంగాణ మరియు హర్యానా రాష్ట్రాల మధ్య గల సాంస్కృతిక సారూప్యతలను, వైవిధ్యాన్ని చాటిచెప్పారు. ఇరు రాష్ట్రాల: సంస్కృతి, సాంప్రదాయాలుభాష మరియు మాండలికాలు కళలు, జానపద నృత్యాలు ?పండుగలు,ఆహారపు అలవాట్లుసంగీతం మొదలైన అంశాలపై విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్యంగా హర్యానా జానపద నృత్యాలు, తెలంగాణ బతుకమ్మ, బోనాల సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ గారు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దేశభక్తితో పాటు ఇతర రాష్ట్రాల జీవనశైలి పట్ల గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు."భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక " అని రాష్ట్రాల మధ్య ఐక్యత పెరిగినప్పుడే దేశం మరింత బలోపేతం అవుతుందని విద్యార్థులు జాతీయ సమైక్యత స్ఫూర్తిని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

**ముత్తారం ఏప్రిల్ 04(జనంసాక్షి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ వర్ధంతి పురస్కరించుకొని. పుష్పగిరి హాస్పిటల్ కంటి వ్యాధుల విభాగం వారి ఆధ్వర్యంలో రెండవ రోజున ఉచిత కంటి వైద్య శిబిరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి ప్రజల వద్ద నుండి అనూహ్య స్పందన లభించింది. కంటి జబ్బులతో ఇబ్బంది పడుతున్న అనేక మందికి పాల్గొన్నారు.ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంబంధిత పరీక్షలు నిర్వహించి,కంటి జబ్బులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ముత్తారం కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగిన జరిగినప్పటినుండి ముత్తారం మండల ప్రజలకు సాగు నీరు, విద్యుత్ సబ్ స్టేషన్ లతోపాటు ఇతర పనుల అభివృద్ధి చెందుతుందంటే అది దుద్దిళ్ళ కుటుంబంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఇలాంటి ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందని అని తెలిపారు.హైదరాబాద్ నుండి వచ్చి ముత్తారం ప్రజలకు వైద్య సేవలు అందజేసిన పుష్పగిరి వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు,నూనెటి కృష్ణ, కొండల్ రెడ్డి, వీర చారి, చంద్రమౌళి కుక్కల చందు, గాధం శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**సుల్తానాబాద్,ఏప్రిల్ 04(జనంసాక్షి) :** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీ ల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న మెట్టు ప్రసాద్, బి రవి అనే ఇద్దరిని పట్టుకుని, సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరు పరిచారు.విచారణ అనంతరం న్యాయమూర్తి ఇద్దరికి రూ.1000 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.



# కమనీయం.. రాములోరి చంద్ర రథోత్సవం
## రామనామ స్మరణతో మారుమోగిన

**ఇల్లందకుంట ఏప్రిల్ 4 (జనంసాక్షి)** జమ్మికుంట జై బోలో హనుమాన్ కి.. రామలక్ష్మణ జానకి అంటూ వేలాదిమంది భక్తుల నామస్మరణంతో ఇల్లందకుంట మారుమోగి పోయింది. అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి చంద్ర రథంపై అధిష్టింపజేసిన సీతారామచంద్ర స్వాముల ఉత్సవమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు చిన్నారులకు కూచిపూడి ముత్యాల మధ్య వందలాది మంది భక్తులు చంద్రరథమును రామనామ స్మరణ జపిస్తూ ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. ఉదయం వేళ సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు భారీగా బారులు తీరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నీటి విడుదలకు కృషిచేసిన ప్రణవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

## ఆబాది జమ్మికుంట 9 ఆర్ పరిధిలోని గ్రామాల రైతులు

**జమ్మికుంట,ఏప్రిల్ 4 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం విశేషంగా కృషి చేస్తుందని పంట పొలాలు చివరి దశలో ఉండగా సాగు నీరు ఇవ్వాలని ఆబాది జమ్మికుంట 9 ఆర్ డిబియం కెనాల్ పరిధిలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, ఎడ్లపల్లి, ఆబాది జమ్మికుంట రైతులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ను కలిసి విన్నవించుకోగా దానికి ఆయన సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు కృషి చేశారని వారు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జమ్మికుంట 9ఆర్ డిబిఎం కెనాల్ పరిధిలోని రైతులము సాగు నీరు కావాలని ప్రణవ్ ను కోరగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోని మాట్లాడి నీరు విడుదల చేపించారని వారు తెలిపారు.దీనికి కృతజ్ఞతగా రైతులు ప్రణవ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యంలోనే చిన్నారులకు బాల సాహిత్యం అందించాలి
## బాలసాహిత్య రచయిత పర్శరాములు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 04, (జనంసాక్షి) :** బాల్యంలోనే ఉత్తమ బాల సాహిత్య అందించి బాల్యాన్ని చక్కగా తీర్చిదిద్దాలనీ, భవిష్యత్తులో ఉత్తమ పౌరసమాజం నిర్మించబడుతుం దని, బాలలు రచయితలుగా, సమాజ నిర్మాతలుగా రాణించాలని ప్రముఖ బాలసాహిత్య రచయిత, పరిశోధకులు డా. వారసవేణి పర్శరాములు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు బాలల గేయ రచనపై కార్యశాల నిర్వహించారు. పర్శరాములు మాట్లాడుతూ బాలలు ప్రతి ఒక్కరు పాటలు, కవిత్వం రాయవచ్చు ననీ, పిల్లలకు అందుబాటులో ఉన్న అమ్మ, నాన్న, గురువులు, ఇల్లు, పాఠశాల, రైతు, కూలీ, పంటలు, చదువు పిల్లలకు సంబంధించిన అన్ని కోణాల్లో స్పందించి గేయాలు, కవిత్వం రాయవచ్చునన్నారు. బాల్యం అమూల్యమైనదని చక్కగా మలుచుకోవాలని, నైతిక మానవతా విలువలు పెంపొందించాలని, తల్లిదండ్రులను, గురువు లను, పెద్దలను గౌరవించాలన్నారు. భవిష్యత్తులో మేధావులుగా, సమాజం నిర్మాతలుగా రాణించాలని అన్నారు. తాను ప్రాథమిక విద్య ఈ పాఠశాలలోనే చదివానన్నారు. మాతృ తెలుగు భాషలో పఠనం, లేఖనంలో రాణించిన 29 విద్యార్థులను తెలంగాణ తెలుగు భాష సంఘం ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్శ రాములును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనిమేని ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు బొల్లి నవీన్, వాసరవేణి దివ్య, గొల్లపల్లి వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ బర్త్ డే ఛాలెంజ్ - ఇప్పపల్లి

**కథలాపూర్, ఏప్రిల్ 4(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామ సర్పంచిసాంబ నవీన్ ఆధ్వర్యంలో మీ పుట్టినరోజును పచ్చని చెట్టుతో పంచుకోండి, ప్రకృతిని ప్రేమించండి అనే నినాదం ఇప్పపల్లి గ్రామ యువకుల కి తెలియజేశారు.మీ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఒక్కరు గ్రీన్ బర్త్ డే ఛాలెంజ్ ను స్వీకరించి ఇప్పపెల్లి గ్రామం లో ఒక్క మొక్క ను నాటి హరిత ఇప్పపల్లి లో భాగస్వామ్యం కాగలరని తెలుపుతున్నాను. పుట్టినరోజున మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడే ఒక అద్భుతమైన మార్గం. ప్రతి పుట్టినరోజుకు కనీసం ఒక మొక్క నాటడం ద్వారా పర్యావరణంలో ఆక్సిజన్ స్థాయిలను పెంచి, హరిత ఇప్పపల్లి కి తోడ్పడవచ్చు. ఈ ఆచారం కేక్ కటింగ్ కంటే ఎక్కువ కాలం గుర్తుండిపోయే జ్ఞాపకంగా, ప్రకృతితో అనుబంధాన్ని పెంచుతుంది అని తెలియజేసారు.



## జగ్జీవన్ రాం జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**జనంసాక్షి గంగాధర:**
మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శనివారం వైస్ చైర్మన్ లు తాళ్ళ సురేష్.బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం.119 వ.జయంతి ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. చొప్పదండి ఎమ్మెల్యే. కరీంనగర్ డిసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ లో జరుగు భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాళ్ళ శ్రీనివాస్. సీనియర్ నాయకులు దోమకొండ మల్లయ్య.ఎలుక అంజన్న, తాళ్ళ స్వామి.శనిగరం నరేష్. గంగాధర రఘు.గంగాధర నగేష్. తాళ్ళ శేఖర్ గంగాధర రమేష్. గంగాధర రవి.తాళ్ళ లక్ష్మన్. తడగొండ శంకర్. శ్రీకాంత్. సుధాకర్.రమేష్. సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ప్రారంభించిన పిడి వెంకటమాధవ రావు

**ముస్తాబాద్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట మాధవరావు చేతులమీదుగా శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ ప్రారంభానికి విచ్చేసిన డిఇ సాజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షలను అందిస్తున్నది.మండల వ్యాప్తంగా 455 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 423 మార్కింగ్ చేసినవి,376 బేస్ మెంట్ లో ఉన్నవీ,299 గోడలు అయినవి,265 స్లాబ్ అయినవి 98 ఇండ్లు పూర్తి అయినవని తెలిపారు.ఈ కార్యక్రమములోముస్తా మట్ట వెంకటేశ్వర్, నామాపూర్ సర్పంచ్ మదన్ అనిల్ ,ఉప సర్పంచ్ తాళ్ళవిజయ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళబాల్ రెడ్డి,ఎంపిడిఓ లచ్చాలు,మండల హౌసింగ్ ఏఈ మనీష్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులుచక్రధర్ రెడ్డి, మండల తహశీల్దార్ రామచంద్రం, ఏఎంసి చైర్మన్ తలారి రాణి,ఏళ్ళగౌడ్,సడిమెలా బాలయ్య, మిడిదొడ్డీ భాను,రంజాన్ నరేష్,బండి శ్రీకాంత్,కొండం రాజిరెడ్డి, కొప్పురమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**రామగిరి, (జనంసాక్షి ) :**
కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పన్నూరు లో గల సాయిరాం గార్డెన్స్ లో యూకేజీ, 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎడపల్లి గ్రామ పంచాయతీ సెంటర్ లైటింగ్ పై ఫిర్యాదు

**ఎడపల్లి, ఏప్రిల్ 4 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి గ్రామ పంచాయతీలో పథకం కింద ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ మరమ్మతులతో పాటు సెంటర్ లైటింగ్ విద్యుత్ తీగలపై గ్రామానికి చెందిన మాజీ వార్డు పురం శేఖర్ శనివారం ఫిర్యాదు చేశారు. ఎడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రూర్బన్ పథకం కింద ఏర్పాటు చేసినటువంటి సెంటర్ లైటింగ్ గత రెండు సంవత్సరాలుగా మరమ్మత్తులు నోచుకోక గత కొన్ని నెలలుగా సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో ఎడపల్లి గ్రామం అంధకారంగా మారిందన్నారు. రాత్రి సమయంలో నడిచి వెళ్లే ప్రజలు మరియు వాహనదారు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా సదరు స్తంభాలకు సంబంధించిన విద్యుత్ తీగలు బయటకు వచ్చి వేలాడుతున్నాయన్నారు. దీనివల్ల వర్షం పడినప్పుడు మరియు చిన్నపిల్లలకు మరియు పశువులకు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదం పొంచి ఉంది కావున ఏదైనా అవాంఛనీయ సంఘటన జరగకముందే స్పందించి వెంటనే సెంటర్ లైటింగ్ పునరుద్ధరించేలా, ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను సరి చేసే విధంగా ఎడపల్లి పంచాయతీ కార్యదర్శి గారికి ఆదేశాలు జారీ చేయాలని పురం శేఖర్ కోరారు.



## ఏఎంసీ చైర్మన్ తిరుపతి ఆధ్వర్యంలో ఏపీ వ్యవసాయ క్షేత్రాల సందర్శనం



**రుద్రంగి ఏప్రిల్ 4 (జనం సాక్షి)**
రుద్రంగి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రాల సందర్శన లో భాగంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం మండల మార్కెట్ యార్డును సందర్శించడం జరిగింది.వివిధ రకాల పండ్ల బొప్పాయి,తరభుజా,కరభుజా,మామిడి,మొక్కజొన్న పంటల కొనుగోలు విధానాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మార్కెట్ కార్యాలయ అధికారులతో మాట్లాడటం జరిగింది.కార్యక్రమంలో చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్ లు బాణాల లావణ్య రవీందర్ రెడ్డి,ఇందూరీ మధు,ఈసరి శ్రీనివాస్,గోపిడి రవీందర్ రెడ్డి,అల్లూరి సంతోష్ రెడ్డి,నాగుల శంకరయ్య,ఏనుగుల లచ్చిరెడ్డి, ఎండి ఖరీనీ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందించిన సర్పంచ్ నరేష్

**ముస్తాబాద్ ఏప్రిల్ 04( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ బదనకల్ లో జగ్జీవన్ రామ్ ముందస్తు జయంతి వేడుకల్లో భాగంగా వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
### ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ ఎల్లవ్వ

**ముస్తాబాద్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం రామలక్షణ పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రామలక్ష్మి పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశం చేయడం చాలా సంతోషదగ్గ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిరుస్తూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పూర్తిస్థాయిలో బిల్లులు అందించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పాకరామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ది రెడ్డి, పాలకవర్గం ఇందిరమ్మ ఇండ్ల నిర్వాహకులు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం నిర్వహణ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
ఎఐఎస్ఎఫ్, సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి సహకారంతో ఎఐఎస్ఎఫ్ నాయకులు కండె విజేత ? రేణుకుంట్ల ప్రీతమ్‌ల ఆదర్శ వివాహం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అమ్మాయి తరపున, సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అబ్బాయి తరపున వివాహ ప్రమాణ పత్రాన్ని చదివించి, వధూవరులతో సంతకాలు చేయించారు.ఈ ఆదర్శ వివాహం సాదాసీదాగా, సామాజిక విలువలను ప్రతిబింబించే విధంగా నిర్వహించబడింది.కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, సర్పంచ్ కొయ్యడ సృజన్ కుమార్, రామగుండం కార్పొరేటర్ మార్కాపురి సూర్య, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కమ్మర్పల్లి ఏప్రిల్ 04(జనంసాక్షి )**
మండలంలోని ఉప్లూర్ గ్రామంలో శనివారం రోజున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నీ కమ్మర్పల్లి మార్కెట్ చైర్మన్ పాలేపు నర్సయ్య,గ్రామ సర్పంచ్ ఎనుగందుల శైలందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని పేర్కొన్నారు. రైతులందరూ కోనుగులు కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి డిసిసి ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు జెల్లా సదానంద్, కార్యదర్శి శంకర్,ఏఈఓ రమేష్ నాయకులు బోనగిరి భాస్కర్,బద్దం తిరుపతిరెడ్డి,బద్దం రాజేశ్వర్,అవారి సత్యం,నరేష్ అజయ్,రాకేష్,అంజిత్,రాజశేఖర్ సాయన్న,విజయ్,దినేష్,షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట

## ○ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం ○ ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణవ్..

**ఇల్లంతకుంట, ఏప్రిల్ 4 (జనంసాక్షి)** శ్రీ రాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట అని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవంపై స్వామివారు కొలువు దీరిగా ప్రణవ్ దర్శించుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా బ్రహ్మోస్తవాలు పాలకవర్గం, అధికారులు నిర్వహించారని వారికి అభినందనలు తెలిపారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులతో హుజూరాబాద్ ప్రాంతం సుభిక్షంగా ఉండాలనీ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, డైరెక్టర్లు, ఇల్లందకుంట, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ సుంకరి రమేష్, ఆలయ ఈఓ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి పాలకవర్గం పాల్గొన్నారు.



**ప్రణవ్ కు జ్ఞాపికను అందజేసిన ఆలయ చైర్మన్**

అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల లో భాగంగా అతి పెద్ద ఘట్టమైన సూర్యరథోత్సవం చంద్ర రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని లక్షలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయానికి సహకరించిన అధికారులకు ఆలయ సిబ్బందికి కమిటీకి ప్రభుత్వ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదాయం కరువై, అప్పుల పాలై

# ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**ముస్తాబాద్ ఏప్రిల్ 04 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం ఆటో డ్రైవర్ మారెల్లి శ్రీనివాసు(45), అద్దె ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆటో డ్రైవర్ ఉపాధితో సరైన ఆదాయం రాక, అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడినట్లుగా మృతుని బంధువులు వెల్లడించారు. మృతునికి భార్య స్వరూప, వివాహిత కూతురు ఒకరు, కొడుకు తేజ, మరొక కుమార్తె ఉన్నారు.



# గుండంపల్లి గ్రామంలో విద్యార్థులకు ఘన సన్మానం

**మల్లాపూర్, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** విద్యా సంవత్సరంలో గుండంపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో సీట్లు సాధించిన సందర్భంగా మల్లాపూర్ ఎస్సై అనిల్ యాదవ్ మరియు గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థులు నైతిక విలువలను పాటిస్తూ సన్మార్గంలో ముందుకు సాగి, తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య , ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు, జిఖఉూ జడ్పీ పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు, సిరికొండ గంగారెడ్డి, గున్నాల విజయ్, కాగు కిరణ్ గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిర కరపత్రం ఆవిష్కరణ

**మల్లాపూర్, ఏప్రిల్ 04(జనంసాక్షి)** మండలంలోని ముత్యంపేటలో ఈ నెల 10వ తేదీన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నా సందర్భంగా ముత్యంపేట గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం లైన్స్ క్లబ్ చైర్మన్ రేవల్లి తిరుపతి, సర్పంచ్ తేలు నరేష్, ఉప సర్పంచ్ వంగ పోతయ్య, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ దామ రాజేష్, ఆర్ఐ రాజేష్, లైన్స్ క్లబ్ సభ్యులు సామల విష్ణు, మాజీ సర్పంచ్ మారు ఆనంద రెడ్డి తో పాటు పంచాయతీ పాలకవర్గము మరియు గ్రామాభివృద్ధి కమిటీ కంటి వైద్య శిబిరము కరపత్రాన్ని ఆవిష్కరించారు.



# నీటి ఎద్దడిని తీర్చిన

## ఆమ్దాపూర్ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్

**బోధన్, ఏప్రిల్ 4 ( జనంసాక్షి ) :** ఎన్నో రోజుల నుండి బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో అతలాకుతలం అవుతున్న తరుణంలో శనివారం నీటి సమస్యని సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ శాశ్వతంగా తొలగించారు. గ్రామ అభివృద్ధి పథంలో ఉంచే క్రమంలో భాగంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, గ్రామపంచాయతీ పాలకవర్గం కృషితో బోర్ వెయ్యగా నీరు పుష్కలంగా పడ్డాయి. దీంతో ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ మన ఇసుక వాహనం ?

## ప్రజలకు అవగాహన ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు..

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు .. తాసిల్దార్ మారుతి రెడ్డి..




**గంభీరావుపేట ఏప్రిల్ 04 (జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తెలంగాణ మన ఇసుక వాహనం" పథకం ద్వారా ఇసుక సరఫరాను పారదర్శకంగా, సులభంగా మరియు తక్కువ ధరలలో అందుబాటులో ఉంచడం జరుగుతోంది. ఈ విధానంలో, ప్రజలు మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది. దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుంది అని ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఇసుక బుకింగ్ ప్రభుత్వ నిర్ధారిత ధరల ప్రకారం సరఫరా నమోదు చేసిన వాహనాల ద్వారా ఇంటి వద్దకు సరఫరా అక్రమ ఇసుక రవాణా నియంత్రణ అరి కట్టొచ్చని ప్రజలు ఇసుక బుకింగ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను అందరు ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ఇసుకను బుక్ చేసుకోవాలని, అనధికారిక వ్యక్తులు లేదా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని తెలిపారు. ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినా లేదా అక్రమ రవాణా గమనించినా, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు. ఈ పథకం ద్వారా సహజ వనరుల సంరక్షణతో పాటు సమానంగా ఇసుక పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# విద్యుత్ శాఖ పొలం బాట

**ముస్తాబాద్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)** పరిధిలో రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు పొలం బాట ప్రజా బాట కార్యక్రమాన్ని ఎస్.ఈ బిక్షపతి నాయకత్వంలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ సి.ఈ అశోక్ తెలిపారు. శనివారం ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామం లో గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ తో కలసి ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకచ్చారు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్థంబాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యలను ప్రాధాన్యంగా గుర్తించి తక్షణమే సరిచేసామని హామీ ఇచ్చారు. వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏ సమస్య ఉన్నా వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ముస్తాబాద్ సబ్‌స్టేషన్ తనిఖీ సాంకేతిక మెరుగుదలపై దృష్టి ముస్తాబాద్ 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను సి.ఈ అశోక్ స్వయంగా తనిఖీ చేశారు. ట్రాన్స్ఫార్మర్లు, స్విచ్ యార్డ్, నిర్వహణ విధానాలు, భద్రతా చర్యలు, విద్యుత్ సరఫరా నాణ్యత, సాంకేతిక పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ఓవర్‌లోడ్ ఫీడర్లు ఉన్నచో వెంటనే లోడ్ బదలాయింపు చేపట్టాలని, అవసరమైన చోట కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచేందుకు సాంకేతిక చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని బట్టి పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సురక్షితంగా, వినియోగదారులకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉందని సి.ఈ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ -నవీన్, సి ఈ ఆపరేషన్ అశోక్, ఏడిఈ శ్రీనివాసులు, ఏ ఈ ముస్తాబాద్ విష్ణు తేజ, ఎల్ ఐ శ్రీనివాస్, లైన్ మెన్ రాంబాబు, అసిస్టెంట్ హెల్పర్ వెంగలిరెడ్డి గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య.స్వామి, మామిండ్ల కనకవ్వ.శ్రీనివాస్ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

